www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 30 నవంబర్ 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

సిలబస్ ప్రకారం విద్యాబోధన పూర్తి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డివైఇఒ

ప్రజాశక్తి-మండపేట

సిలబస్ ప్రకారం విద్యాబోధన పూర్తి చేయాలని రామచంద్రపురం డివైఇఒ ఫణి కుమార్ అన్నారు. బుధవారం జరిగిన పట్టణ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గౌతమి మున్సిపల్ పాఠశాలల్లో ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ స్థాయిల్లో కాంప్లెక్స్ నిర్వహణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంప్లెక్స్ సమావేశాలకు సెలవు పెట్టకుండా ఉపాధ్యాయులు హాజరు కావాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం తెలుగు, హిందీ, గణితం, బయోలాజికల్ సైన్స్, గురువారం ఇంగ్లిష్, ఫిజికల్ సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతాయన్నారు. సమావేశంలో ఎంఇఒనాయుడు రామచంద్రరావు, మూడు మండలాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

రైతుల కష్టం దళారుల పాలు

- ఎక్కడి ధాన్యం అక్కడే
- మద్దతు ధర రూ. 1637
- రైతుకు అందుతున్నది రూ.14 60
- అంతంత మాత్రమే కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

తొలకరి ధాన్యం పంట చేతికి వచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగం పుంజుకోకపోవడంతో ఎక్కడి ధాన్యం అక్కడే నిలిచిపోయి ఉంది. తుఫాను వర్షాలతో అప్రమత్తమైన రైతులు వేగంగా వరి కోతలు పూర్తి చేశారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.1637 ఉండగా ప్రభుత్వ కొనుగోలు ద్వారా రైతుకు సొమ్ములు తొందరగా అందవని 20 రోజులు ఆలస్యం అవుతోందని తెలపడంతో రైతన్నలు దళారులను ఆశ్రయిస్తున్నారు.

దళారులు హమాలీ ఛార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు మినహాయించుకుని రైతుకు బస్తాకు రూ.1460 చెల్లిస్తున్నారు. దీంతో రైతులు బస్తాకు రూ.170 వరకు నష్టపోతున్నారు. అయినప్పటికీ సొమ్ములు వేగంగా ఇస్తామని దళారులు రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. అయితే ప్రభుత్వం ఆర్బిఎల్ ద్వారా కొనుగోలు చేసే దాన్యం కేంద్రాల్లో వేగంగా ప్రక్రియ మొదలు కాకపోవడంతో రైతులు దళారులు వద్ద ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. దీంతో రైతులకు నష్టం ఏర్పడుతోంది. హమాలి, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు ప్రభుత్వమే చేరుస్తుందని ప్రకటించినప్పటికీ అది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ఆరుగాలం పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించిన దానివల్ల దళారులకే అధిక లాభం చేకూరుతోంది. ఇక రవాణా వాహనాలకు జిపిఎస్ విధానం కొనసాగడంతో ట్రాన్స్‌పోర్ట్ వాహనాలను ఆన్లైన్ చేయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల కొనుగోలు ట్రాన్స్‌పోర్ట్ మరింత జాప్యం జరగడంతో రైతన్నలు దళారులను ఆశ్రయిస్తున్నారు.

కె.గంగవరంలో రైతుతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వర రావు

అమ్మకానికి సిద్ధం చేసిన రైతులు

దీనికే వ్యవసాయ శాఖ అధికారులు ఆర్‌బికె సిబ్బంది చర్యలు తీసుకుని రైతులంతా ప్రభుత్వానికే ధాన్యం అమ్మే విధంగా చర్యలు చేపట్టాలని దళారుల దోపిడీ నుండి రైతులను కాపాడి వారికి మద్దతు ధర అందేలాగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు : ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు

తొలకరి రైతులకు మద్దతు ధర తగ్గడం లేదని ప్రభుత్వానిసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు ఆయన కె.గంగవరం మండలంలోని వేణుగోపాలస్వామి ఆలయ భూములను సాగు చేస్తున్న రైతుతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన ధర రైతుకు దక్కక పోగా దళారులు కేవలం రూ 1460 లు చెల్లిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరిగిపోవడంతో అన్నిచోట్ల మగతాలు తగ్గిస్తుండగా దేవస్థానం ఎకరాకు రూ.32 వేలు శిస్తులు నిర్ణయించారని దీంతో సామాన్య రైతులకు వ్యవసాయం దండగానే పరిస్థితికి వచ్చారని దేవాదాయ శాఖ భూములకు శిస్తులు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. దేవస్థానం భూములకు శిస్తులు తగ్గించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేకుంటే రైతులకు మరింత నష్టాలు తప్పు అని ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరింత ప్రోత్సహించాలని ఎంఎల్‌సి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా కోరారు.

సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తా...

దళారుల చేతుల్లో రైతుల నష్టపోవడాన్ని తాము పరిశీలించాము. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తా. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నత్తనడకగా కొనుగోలు సాగుతున్నాయి. దీంతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. రైతులకు నాణ్యమైన సంచులు అందించాలి. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు రైతులకే చెల్లించాలి. మండలంలో 40 శాతం వరకు కోతలు పూర్తయ్యాయి.

–ఇళ్ల సూర్యనారాయణ,వ్యవసాయసలహా మండలి ఛైర్మన్

దళారులకు విక్రయించి నష్టపోవద్దు

తొలకరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి రైతులు నష్టపోవద్దు. రైతులకు దళారులు తక్కువ మొత్తంలో సొమ్ము చెల్లిస్తున్నారు. ఆర్‌బికెల ద్వారా విక్రయించి మద్దతు ధర పొందాలి. ఈ మేరకు రైతులందరిని కలిసి మద్దతు ధర గురించి వివరిస్తున్నాము. అదేవిధంగా వాహనాలకు జిపిఎస్ సిస్టం వల్ల కొంత ఆలస్యం అవుతోందని దీనిపై ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను.

–ఎన్.సత్యప్రసాద్, ఎఒ, రామచంద్రపురం మండలం

రబీకి సన్నద్ధం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో ఖరీఫ్ కోతలు పూర్తయినందున రబీ సంబంధించి వరి విత్తనాలు చల్లుకొనే విధంగా రైతులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.బుధవారం అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, రాష్ట్ర రైతు విభాగపు జోనల్ ఇన్చార్జి కొవ్వూరి త్రినాథ్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఓలేటి దాసు, డ్రైనేజీ ఇఇ ఏడుకొండలు తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శుక్లా

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ రెండవ పంట వేసుకోవడానికి అనువైన వాతావరణము ఉందని, అవసరమైన విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని రైతులు పంట సాగు చేసుకునే విధంగా ముందుకు రావాలని అన్నారు. రబికి కావలసిన నీటి సదుపాయం ఉందని అవసరమైన మరమ్మతులు చేపడతామని కలెక్టర్ తెలిపారు. పూడికతీత పనుల తో పాటు వివిధ కాలువ పనుల్లో పంట పండించే రైతులను భాగస్వామ్యం చేస్తే సత్ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. అంతర్వేది పరిసర ప్రాంత రైతుల అవుట్ ఫాల్ స్లూయిజ్ పనులను చేపట్టాలనే రైతుల అభ్యర్థన మేరకు రైతు విభాగ ప్రతినిధులు పరిశీలన అనంతరం కాలువ పూడిక తీత పనులకు కావలసిన నిధులు మంజూరు చేశామన్నారు. అదేవిధంగా అంతర్వేది దగ్గర గొంది పంట కాలువలతో పాటు రాళ్ల కాలువకు పూడిక తీయుటకు కావలసిన నిధులు మంజూరు చేశామన్నారు. అదేవిధంగా రైతు విభాగం ప్రతినిధుల సూచనలతో పసలపూడి లాకుల వద్ద కల్వర్టు దెబ్బతినడం వల్ల 300 రైతులు పంటలు వేసుకోవడానికి అవకాశం కోల్పోతున్నారని సమాచారంతో తక్షణం మరమ్మతుల కింద రూ.రెండు లక్షల 75 వేలు మంజూరు చేశామన్నారు. అదేవిధంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పంట సాగుకు సాగునీరు అందించడంలో గండి పడిన ప్రాంతాల్లో పనులు తక్షణ చేపట్టే విధంగా అవసరమైన నిధులు సమకూర్చుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రైతు విభాగపు సభ్యులు జున్నురి రామారావు, ఆదర్శ రైతు సత్తి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'రెడ్‌క్రాస్'కు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి అమలాపురం

సేవా దృక్పథంతో పనిచేసే రెడ్ క్రాస్ సంస్థకు ఇతోధికంగా సహకారం అందిస్తే సామాన్య ప్రజానీకానికి అవసరమైన సేవలు అందించవచ్చునని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సంస్థ ప్రెసిడెంట్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం అమలాపురంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సంస్థకు నిధుల సమకూర్చటంలో ప్రతిభ కనపరిచిన కొత్తపేట ఆర్‌డిఒ ఎం.ముక్కంటిని కలెక్టర్ సన్మానించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బ్లడ్ స్టోరేజ్ పాయింట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని దీనిని రెడ్ క్రాస్ సంస్థ ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. కొత్తపేట రెవెన్యూ డివిజనల్ పరిధిలో వివిధ సంస్థల సహకారం ద్వారా రూ.10 లక్షల 11 వేలు సమీకరించి రెడ్ క్రాస్ సంస్థకు కు అందించడం అభినందనీయమని అన్నారు. నిధులు సేకరణలో కొత్తపేట ఆర్‌డిఒ చొరవను కలెక్టర్ అభినందించారు. ఇదే తరహాలో జిల్లావ్యాప్తంగా అందరూ తహశీల్దార్లు వివిధ శాఖల అధికారులు సంస్థ బలోపేతానికి నిధులు సమకూర్చే విధంగా ముందుకు రావాలన్నారు. ఈ నిధులను బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటుకు వినియోగించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ కోరుకొండ సత్యనారాయణ, సెక్రెటరీ డాక్టర్ శర్మ, కోఆర్డినేటర్ వై.ప్రసాద్, జంపన బుచ్చిరాజు, మధురాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులను వివరాలు అడుగుతున్న ఎస్ఐ

రాత్రి వేళల్లో పోలీసుల ప్రత్యేక నిఘా

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని రహదారులపైనా, గ్రామాల్లోను రాత్రి వేళల్లో పోలీసుల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆలమూరు ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ వెల్లడించారు. బుధవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల ప్రాంతంలో ఆయన సిబ్బందితో పర్యటించారు. ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న కొందరిని, అనుమతులు లేకుండా వెళుతున్న లారీలను ఆపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి కారణాలు లేకుండా రాత్రి వేళల్లో తిరిగితే చర్యలు తప్పవన్నారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చేవారు తగిన కారణాలు చెప్పాలన్నారు. అలాగే వాహనాలకు సంబంధించిన రికార్డు పోలీసులు అడిగిన తక్షణం వారికి చూపించి సహకరించాలని అన్నారు. అలాగే కొత్తూరు, జొన్నాడ సెంటర్లలో, మడికి నుండి జొన్నాడ వరకు జాతీయ రహదారిపై నిరంతరం నిఘా ఉంచామని ఎస్క్మి తెలిపారు.

ప్రభుత్వం అందర్నీ మోసం చేసింది

- బహిరంగ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్
- ముమ్మిడివరం నియోజకవర్గంలో సాగిన యువగళం యాత్ర

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వైసిపి ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని టిటిఆర్ నగర్ నుంచి బుధవారం యువగళం ప్రారంభమైంది. తొలుత నూతనంగా నిర్మించిన టిడిపి కార్యాలయాన్ని లోకేష్ ప్రారంభించారు. అనంతరం పెద్ద వంతెన వద్ద టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అవినీతి మయమైన వైసిపి ప్రభుత్వం మరో మూడు నెలల్లో మాడి మసై పోవడం ఖాయమన్నరు. ముఖ్యమంత్రి జగన్ చంద్రబాబుకి అవినీతి మరక అంటించాలని ప్రయత్నించి భంగపడ్డారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు చివరికి న్యాయవాదుల పట్ల జగన్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. జగన్‌కి పేదవాళ్లు మంచి ఇంట్లో ఉండటం ఇష్టం ఉండదన్నారు. అందుకే టిడిపి కట్టిన టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. ఒక పక్క బటన్‌లు నొక్కుతూ మరో పక్క పేదల బతుకులను రోడ్లపైకి లాగుతున్నాడని విమర్శించారు. రాబోయే రోజుల్లో పీల్చే గాలిపైనా పన్నులు వేస్తాడని ఎద్దేవా చేశారు. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేశాడన్నారు. అభయహస్తం డబ్బులు రూ.2,500 కోట్లు దొచేశాడన్నారు. జాబ్ క్యాలెండర్‌ను అటకెక్కించాడని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, అన్ని ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని, జిల్లా కేంద్రాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నారన్నారు. అవి రైతులకు ఉరితాళ్లు అన్నారు. పోలీసులకు సరెండర్స్, టిఎ, డిఎలు సైతం ఇవ్వట్లేదన్నారు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారన్నారు. ఎంఎల్‌ఎ సతీష్ కుమార్ ముమ్మిడివరాన్ని అవినీతికి అడ్డాగా మార్చేశారన్నారు. ఆయన కలెక్షన్ కుమార్‌గా మారారన్నారు. మత్స్యకారులకు ఇచ్చే నష్టపరిహారంలోనూఆయన వాటాలు వసూలు చేస్తున్నారన్నారు. మత్సకారులకు కేటాయించిన డీజిల్ దారి మళ్లించేస్తూ పెద్దఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. యానాం నుంచి లిక్కర్ తెచ్చి ముమ్మిడివరంలో అమ్మేస్తున్నారన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో ఎంఎల్‌ఎ కలెక్షన్ కుమార్ అక్రమార్జన రూ.400 కోట్ల పైమాటేనన్నారు. ఇది వైసిపి నాయకులు, కార్యర్తలే చెబుతున్న మాట అన్నారు. ఎదుర్లంక వద్ద రూ.79 కోట్లుతో గ్రోయిన్ల నిర్మాణానికి 2019లో శంకుస్థాపన చేశారు. అది శిలాఫలకానికే పరిమితమైందన్నారు. 2022 మేలో ఐ. పోలవరం మండలానికి రక్షణ వలయంగా ఉన్న 22 కిలోమీటర్ల ఏటిగట్టు ఆధునికీకరణకు హామీ ఇచ్చి, తర్వాత పట్టించుకోలేదున్నారు. పల్లంకుర్రు–మూలపొలం వంతెన, గోగుల్లంక వంతెన, ముమ్మిడివరం–కాట్రేనికోన రహదారి నిర్మాణాలు శిలాఫలకాలకే పరిమితమయ్యాయన్నారు. రివిట్మెంట్ నిర్మాణాన్ని పూర్తిగా గాలికొదిలేశారన్నారు. టిడిపి హయాంలో అప్పటి ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు రూ.1800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం టిడిపి ప్రభుత్వం రూ.110 కోట్లు నిధులు కేటాయించిందన్నారు. వైసిపి ప్రభుత్వం దాన్ని నిలిపేసిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో దళితులపై దాడు పెరిగిపోయాయన్నారు. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి కొవ్వూరులో మహేంద్ర వరకూ జగన్ పాలనలో దళితులు సమిధలయ్యారన్నారు. అనంతరం ఆయన మహిళలు, యువత, దళితులతో సమావేశాలను నిర్వహించారు. ఆయన వెంట టిడిపి నాయకులు హరీష్‌మాథుర్, దాట్ల సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

వినతులను పరిశీలిస్తున్న లోకేష్

టిడిపి నాయకులతో సెల్ఫీ దిగుతున్న లోకేష్

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ సతీష్ కుమారి

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రూ.3లక్షల విలువైన సింగిల్ ఫేజ్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో ఎల్లంపంపు గ్రామంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారమవుతుందని వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమెల్లి సతీష్ కుమారి అన్నారు. వెంకటాయపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లంపంపు గ్రామంలో ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ అందరూ సక్రమంగా వినియోగించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఇడిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, ఎంపిటిసి సభ్యులు కనితి వెంకటేశ్వరి, విద్యుత్ శాఖ ఎఇ యేసురాజు, వార్డు సభ్యులు మేడిశెట్టి వెంకటేష్, బి.దేవి, సచివాలయం కన్వీనర్లు, ఎలక్ట్రికల్ లైన్మెన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండలంలోని గుత్తెనదీవిలో కొత్త సబ్‌స్టేషన్ 33కెవి లైన్ నిర్మిస్తున్నందున గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకా రవి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎదుర్లంక, మురమళ్ల, కొమరగిరి గ్రామాల్లో ఆక్వా చెరువులకు, గృహాలకు విద్యుత్ అంతరాయానికి కలుగుతుందన్నారు. వినియోగదారులు సహరించాలని ఆయన అన్నారు.

నేడు 'మండపేట' కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 30వ తేదీ గురువారం ఉదయం 1100 గంటలకు కౌన్సిల్ సమావేశంలో నిర్వహిసాత్మని ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి తెలిపారు. ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు.

లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

ప్రజాశక్తి -మామిడికుదురు

యువగళం పాదయాత్రలో ఈనెల 27న తాటిపాక బహిరంగ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు అవినీతి, అక్రమాల పై విమర్శలు చేసిన విషయం విదితమే. దీనికి స్పందించిన ఎంఎల్ రాపాక వరప్రసాదరావు నారా లోకేష్ పై తీవ్రస్థాయిలో అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ, కుటుంబీకులను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని టిడిపి మండల శాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అన్నారు. లోకేష్‌పై ఎంఎల్‌ఎ రాపాక చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు. బుధవారం మామడికుదురులో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. రాజకీయంలో విమర్శలు ప్రతి విమర్శలు హుందా తనంగా ఉండాలి కానీ వ్యక్తిత్వ దూషణకు దిగడం సరికాదన్నారు. రాజోలు నియోజక వర్గంలో ఎంఎల్‌ఎ రాపాక అవినీతికి పాల్పడ్డలేదని ఆధారాలు ఉంటే బహిర్గతం చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జాలెం శ్రీనివాసరాజా, సుధా బాబ్జీ, మద్దాల పెద్దకాపు,బోనం బాబు ,కడలి నూకరాజు , వర్ధినేడి బాబ్జి, బోనం బాబు.తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న టిడిపి జనసేన నాయకులు

72 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య శిబిరంలో అంగర పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పిఎస్ఎస్‌డి. రత్నకుమారి ఆధ్వర్యంలో పలు వ్యాధులకు సంబంధించి 72 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అంగర గ్రామ శివారు కముజుల కొంపలు వద్ద బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. రత్నకుమారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమానికి వచ్చిన గర్భిణులు, వద్ధులు, బాలింతలకు ఈకార్యక్రమం ప్రాముఖ్యతను తదితర విషయాలను ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెల్త్ అసిస్టెంట్ వి.వెంకటేశ్వర్లు, ఎఎన్ఎంలు, 104, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలపై లోకేష్‌కు రజకుల వినతి

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురులో యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు మండల రజక సంఘం అధ్యక్షులు కోటిపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో రజక సమస్యలపై వినతిపత్రం అందజేశారు. తమను ఎస్‌సి జాబితాలో చేర్చాలని, శాసనమండలి, శాసనసభ స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని, టిటిడి పాలక మండలి నామినేటెడ్ పదవులలో స్థానం కల్పించాలని, కులవత్తి చెరువులపై లీజు రద్దు చేసి యాజమాన్య హక్కు కల్పించాలని, తదితర అంశాలను వినతిపత్రంలో పేర్కొన్నారు. లోకేష్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తానని హామీ ఇచ్చారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, ఉపాధ్యక్షులు గుడిమెళ్ళంక కాశీ, జనసేన మండలి కార్యదర్శి కాట్రేనిపాడు నాగేంద్ర, కొత్తపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు లో లోకేష్ కు వినతిపత్రం అందిస్తున్న రజక నాయకులు

వైసిపి చట్ట విరుద్ధ కార్యక్రమాలపై ఫిర్యాదు

అయినవిల్లి వైసిపి ప్రభుత్వ పాలనా కాలంలో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వ్యతిరేకించిన వారిపై వ్యాఖ్యలు చేసిన వారి పైన పెడుతున్న అక్రమ కేసులు దాడులు విషయమై యువగళం పాదయాత్ర చేస్తున్న టిడిపి జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ ఫిర్యాదు చేశారు. ముమ్మిడివరం లో యువగళం పాదయాత్ర లో లోకేష్ ను బుధవారం కలిసినట్లు తెలిపారు.

కాంట్రాక్ట్ బిల్లులు నిలిపివేసిన వైసిపి ప్రభుత్వం

అంబాజీపేట 2014 నుంచి 2019 వరకు గ్రామీణ రోడ్లు నిర్మించిన కాంట్రాక్టు బిల్లులు వైసిపి ప్రభుత్వం నిలిపివేసిందని లోకేష్ కి విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో చిన్నం బాల విజయరావు తెలిపారు. ఈ విషయమై లోకేష్ సానుకూలంగా స్పందించారన్నారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

బోల్తా పడిన ట్రాక్టర్ ట్రక్కు

ధాన్యం లోడు ట్రాక్టర్ బోల్తా

ప్రజాశక్తి-బిక్కవోలు

ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ట్రక్కు కెనాల్ రోడ్‌లో బుధవారం బోల్తా పడింది. పిఠాపురం నుంచి 170 ధాన్యం బస్తాలతో బిక్కవోలు శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లుకు వెళ్తున్న ట్రాక్టర్ బిక్కవోలు దాటిన తర్వాత సీతమ్మ చెరువు వద్ద బోల్తా పడింది. కేవలం ట్రక్కు మాత్రమే బోల్తా పడటంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అనపర్తి నుండి బిక్కవోలు వరకు కెనాల్ రోడ్డు మీద పెద్ద పెద్ద గుంతలు పడటం వల్ల తరచూ ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని,ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

లబ్ది డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

సంక్షేమ పథకాలపై డిస్‌ప్లే బోర్డు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక 9వ సచివాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా 18,19 వార్డుల ప్రజలకు నాలుగున్నర సంవత్సరాలలో వివిధ పథకాలు ద్వారా రూ.20.24కోట్లతో చేకూరిన లబ్ధిని చూపే డిస్‌ప్లే బోర్డు, వైసిపి పతాకాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వేగుళ్ళ నారయ్యబాబు, కౌన్సిలర్ నాయుడు లక్ష్మీ సౌజన్య, టౌన్ కన్వీనర్ మురమిడివరపు బాపిరాజు, మున్సిపల్ మేనేజర్ టి.కనకరాజు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి భవాని తదితరులు

కాపవరంలో 'పల్లెకు పోదాం'

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని కాపవరం గ్రామలో బుధవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షురాలు అంబటి భవాని హాజరయ్యారు. వైసిపి వలన గ్రామానికి చేకూరిన లబ్దిని ఈ సందర్భంగా ఆమె వివరించారు. గ్రామంలో పార్టీ లోటు పాట్లు గురించి చర్చించారు. సర్పంచ్ యనమదల మంగాదేవి అధ్యక్షత వహించారు. మండల కన్వీనర్ నాగరాజు మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి కడియాల శ్రీనివాస్, పంచాయతీ వార్డు సభ్యులు గంధం సత్యవతి, ముద్రగడ వీరబాబు, దంగేటి లోవరాజు, వనుం ఆదినారాయణ, మాజీ సర్పంచ్లు గీసాల కపానందం, గీసాల సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

6వ రోజుకు 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం బుధవారం నాటికి 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వేగుళ్ళ. జోగేశ్వరరావు మాట్లాడుతూ 2024లో టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భావితరాలకు భరోసా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తొర్లపాటి లాజర్, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక ఏడిద రోడ్డులో నిరుపయోగంగా ఉన్న టాయిలెట్స్

నిరుపయోగంగా పబ్లిక్ టాయిలెట్స్

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డు పెద్ద వంతెన, కృష్ణ టాకీస్ ఎదురుగా, ఏడిద రోడ్డులోని ఆటో స్టాండ్ సమీపంలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ నిరూపయోగంగా మారాయి. పట్టణ పరిశుభ్రతలో భాగంగా గత ప్రభుత్వంలో వీటిని నిర్మించినప్పటికీ ప్రస్తుతం ఇవి వినియోగం లేకపోవడంతో పాడైపోతున్నాయి. వీటిని వినియోగంలో తీసుకురావడంతో పట్టణ పరిశుభ్రతతో పాటు ప్రయాణికులకు ఇవి ఉపయోగపడతాయని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

'స్పందన'లో ప్రజా సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

స్పందన -జగనన్నకు చెబుదాం కు వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ ఆదేశించారు.బుధవారం స్థానిక అల్లవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్.. అమలాపురం ఆర్‌డిఒ జి.కేశవ వర్ధన్ రెడ్డితో కలిసి అర్జీదారుల నుంచి 86 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రతి సోమవారం జిల్లాస్థాయి స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమాలతో పాటు మండల స్థాయిలో వారానికి రెండు రోజులు (బుధవారం, శుక్రవారం) జగనన్నకు చెబుదాం నిర్వహించాలని ఆదేశించిందన్నారు. దీనిని బట్టి ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఎంత ప్రాధాన్యత నిస్తుందో అధికారులు గుర్తించి క్షేత్రస్థాయిలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలని, ఏ రోజు వచ్చిన అర్జీలను ఆ రోజే ఓపెన్ చేసి నిశితంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాని కోసం ప్రత్యేకంగా ఒక టోల్ ఫ్రీ నెంబర్ 1902 ఏర్పాటు చేశారని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవల అందులలో ఇబ్బందులు తలెత్తితే అర్జీదారులు టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఈ ఫిర్యాదులను రాష్ట్ర స్థాయి టీములు సమస్యలు పరిష్కారమయ్యేదాకా ట్రాకింగ్ చేస్తుంటాయని, అధికారులు ఈ విషయాన్ని గమనించి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారి జివి.సత్యవాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ ఎస్.మధుసూదన్, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి కె.భీమేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గా రావు దొర, డిసి హెచ్ఎస్ పద్మశ్రీరాణి, డిపిఒ వి.కృష్ణకుమారి, సిపిఒ వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

యానాం వార్తలు

పలువురికి అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో వివిధ శాఖలలో యుడిసిలుగా పని చేస్తున్న పలువురు ఉద్యోగులకు అసిస్టెంట్లగా ఉద్యోగోన్నతి లభించింది. పుదుచ్చేరి వ్యాప్తంగా పలువురికి ఉద్యోగోన్నతి కల్పించగా యానానికి సంబంధించి ఆరుగురు ఉన్నారు. త్వరలో సంబంధిత శాఖలు కేటాయిస్తారు.

ఘనంగా పిరమిడ్ 3వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - యానాం

స్థానిక యానాం బీచ్ రోడ్‌లోని రామకష్ణ పరమహంస పిరమిడ్ మూడోవ వార్షికోత్సవాన్ని అన్యం రామకష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి నెల పౌర్ణమి రోజున మెడిటేషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు అన్యం రామకృష్ణ తెలిపారు.

కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-మండపేట

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎన్‌జిసి కెజిపిజి బేసిన్ మేనేజర్ బెర్నార్డ్ ఎలాంగో, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఎస్‌విఎస్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వరప్రసాద్ రెడ్డితో కలిసి ప్రభుత్వ చేపట్టిన కాలుష్య నియంత్రణ కార్యక్రమంలో ఇండియన్ ఎనర్జీ వీక్‌లో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బెర్నార్డ్ ఎలాంగో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితానికి తమ వంతు సహాయం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయానికి మరమ్మతులు

ప్రజాశక్తి-ఆలమూరు

బ్రిటిష్ కాలంలో నిర్మించిన రెవెన్యూ కార్యాలయానికి రక్షణ చర్యలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఐ.పి.శెట్టి మాట్లాడుతూ ఈ భవనం బ్రిటిష్ కాలంలో సుమారు శతాబ్ద కాలం పైబడి నందున వర్షాకాలంలో పైకప్పు నుంచి లీకేజీ ఉందన్నారు. దీంతో రికార్డులు, కంప్యూటర్ విభాగాలపై వరద నీరు పడుతుండటంతో వాటిని రక్షించుకోవడానికి సిబ్బంది అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎంఎల్‌ఏ చిర్ల జగ్గిరెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల దృష్టికి తీసుకువెళ్ళి పాలనా వెంటనే ప్రతిపాదించామన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న పై కప్పు పైన తాత్కాలికంగా రేకు షెడ్డు నిర్మాణానికి ఆమోదించారనితెలిపారు. ఈ మేరకు బుధవారం మెటీరియల్ రావడంతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ జానకి రామయ్య, వైసిపి నేత కుడిపూడి లోవ సత్యనారాయణ ఉన్నారు.

మెటీరియల్ అన్‌లోడింగ్ చేస్తున్న దృశ్యం

2, 3 తేదీల్లో ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి-అమలాపురం

ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణలో భాగంగా డిసెంబర్ 2, 3 తేదీల్లో యువత ఓటు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణలోని పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024 లో భాగంగా గడచిన వారంలో ఫారం-6, 7, ఫారం-8 లు కలిపి 11975 దరఖాస్తులు అందాయన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ మొదలు నుంచి ఇప్పటి వరకు జిల్లాలో సుమారుగా 40 వేల దరఖాస్తులు అందాయన్నారు. తహశీల్దార్లు, బిఎల్ఒల సహాయంతో క్షేత్రస్థాయిలో ధ్రువీకరించి క్లైములు మరియు అబ్జెక్షన్లను డిస్పోస్ చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపు, పేరు, ఫొటోల సవరణ కోసం డిసెంబర్ 9 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. జనవరి 5, 2024న తుది ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందన్నారు. రానున్న డిసెంబర్ 2,3 తేదీల్లో నూతన ఓటర్ల నమోదు కొరకు ప్రత్యేక శిబిరం నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నుంచి ఆదేశాలు అందాయన్నారు. ఆయా తేదీల్లో జిల్లాలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్స్ ద్వారా నూతనంగా ఓటు నమోదు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించాలన్నారు. భారత ఎన్నికల సంఘం గైడెన్స్(నియమాలు) ప్రకారం జిల్లాలో 40 వేల యువ ఓటర్లు ఉండాలని, కానీ ఇప్పటివరకు ఓటర్ కార్డు ఉన్న మరియు నూతనంగా ఓటు నమోదు చేసుకోవడానికి దరఖాస్తు చేసుకున్న యువ ఓటర్లు 26 వేల మంది మాత్రమేనని అన్నారు. ఈ వారం పది రోజుల్లో డిగ్రీ, ఇంజనీరింగ్ మరియు ఇతర కళాశాల్లో ప్రత్యేక క్యాంపైన్ నిర్వహించి ఆ గ్యాప్‌ను పూరించాలన్నారు. నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్లకు సంబంధించిన ఓటర్ కార్డులను స్పీడ్ పోస్ట్ ద్వారా వారికి అందజేసే ప్రక్రియ జిల్లాలో మొదలైందని తెలిపారు. జిల్లాకు ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ గా పరిశ్రమల శాఖ కార్యదర్శి యన్. యువరాజ్ నియమితులయ్యారన్నారు. ఈ వారం ఆయన జిల్లాకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.కార్యక్రమంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కామన ప్రభాకర్ రావు, బిఎస్‌పి తరపున కె.చంద్రరావు, బిజెపి నుంచి డి.రాజేష్, టిడిపి తరపున అల్లాడి స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బిఎల్‌ఒలు తప్పనిసరిగా హాజరు కావాలి

మండపేట డిసెంబరు 2,3 తేదీల్లో నిర్వహించనున్న ప్రత్యేక శిబిరానికి బిఎల్‌ఒలు తప్పనిసరిగా హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొత్త ఓట్లు నమోదు, చిరునామా మార్పు, ఓట్ల తొలగింపు తదితర దరఖాస్తులు పూర్తిగా పరిశీలించాలన్నారు. చనిపోయిన ఓట్లు తొలగించవలసి వస్తే డెత్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. అది లేకపోతే ఇంటి సమీపంలోని కనీసం 5 గురి చేత సంతకాలు చేయించుకోవాలని వారి ఆధార్ నమోదు చేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి కొత్తగా వచ్చిన వారి దరఖాస్తు పూర్తిగా పరిశీలన చేయాలన్నారు. నిర్ణయించిన సమయం ప్రకారం బిఎల్‌ఒలు ఆయా కేంద్రాల్లో చివరి వరకు ఉండాలన్నారు. భోజనాన విరామ సమయంలో తాళాలు వేసి బయటకు వెళ్లకూడదని ఉన్నచోటే భోజనం చేసేలా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ సంరద్భంగా ఆన్లైన్ చేసిన పలుదరఖాస్తులు పరిశీలించారు. డిఇ శ్రీనివాస్, ఎఇ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

చిన్నారుల కోసం సమయాన్ని కేటాయించాలి

ప్రజాశక్తి-మండపేట

తల్లిదండ్రులు వారి చిన్నారులతో గడిపేందుకు సమయాన్ని తప్పక కేటాయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, రూరల్ సిఐ శ్రీధర్ కుమార్‌లు అన్నారు.బుధవారం రాత్రి స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్లో స్కూల్ 25వ వార్షికోత్సవం వేడుకలకు చైర్‌పర్సన్ రాణి, వైసిపి యువ నాయకుడు తోట పృథ్వీ, వార్డు కౌన్సిలర్ చిట్టూరి సతీష్, సీఐలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు అని ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకోవాలన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధితో చేయడంతో పాటు విద్యార్థులకు అమ్మఒడి, పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అందర్నీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం శాండ్రీనా, అన్నా మేరీ గోపు, ప్రేమకుమారి, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెంటెన్స్ వార్షికోత్సవ కార్యక్రమంలో చైర్‌పర్సన్ రాణి తదితరులు

ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, పల్లంకుర్రు గ్రామ శివారు పోర కాపురస్తులు రేకాడి పెదకాసులయ్య గారి కుమారుడు నరసింహారావుకు చెందిన కందికుప్ప గ్రామం తాలూకు జిరాయితీ మెరక రి.స. నెం. 12రు, రి.స. నెం. 13రులలో య. 0.15 1/4ట్లు భూమికి సంబంధించిన లింకు దస్తావేజు నెం. 527/2017రు గల ఒరిజినల్ దస్తావేజులు తీసుకొని ది. 20-11-2023 సం॥రం తేదీన కందికుప్ప గ్రామం నుంచి కాకినాడ వెళుతున్న సమయంలో మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

రేకాడి నరసింహారావు
తండ్రి: రేకాడి పెద కాసులయ్య
పోర గ్రామం, పల్లంకుర్రు
కాట్రేనికోన మండలం
సెల్: 9640281264

భీమక్రోసుపాలెంలో 'పరంజ్యోతి' వర్ధంతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

భీమక్రోసు పాలెం గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గుర్రాల పరంజ్యోతి 18వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరంజ్యోతి చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాల మౌనం పాటించి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు జనిపల్లి సత్తిబాబు మాట్లాడుతూ పరంజ్యోతి ప్రజల కోసం జీవించాడని ప్రజా సమస్యలు తన సమస్యలుగా భావించి వాటి పరిష్కారం కోసం రాజీలేని పోరాటం సాగించాడన్నారు. ఆయన ఆశ సాధనకు మనం కషి చేసినప్పుడే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల నాయకులు యన్నం నాగు, విప్పర్తి సుబ్బలక్ష్మి, ముడే సూర్యనారాయణ , సాధన చంద్రకాంతం, ఖండవల్లి సింహాద్రి, జె సత్యవేణి సుందరపల్లి బేబీ, గుండుపల్లి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

పరంజ్యోతి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గృహ నిర్మాణాల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని గ్రామాలలో జగనన్న కాలనీలో చేపడుతున్న గృహ నిర్మాణాల పై మెగా డ్రైవ్ నిర్వహించి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఎంపిడిఒ నాతి బుజ్జి ఆదేశించారు. మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు మరియు గృహ నిర్మాణ శాఖ ఇంజినీరు శ్రీనివాస్ మరియు వర్క్ ఇన్‌స్పెక్టర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీలో వివిధ దశలో ఉన్న గృహ నిర్మాణాలను మెగా డ్రైవ్ నిర్వహించాలన్నారు. జనవరి నెలాఖరులోపు పూర్తిచేసేలా గృహ నిర్మాణదారులను పూర్తిచేయాలని అన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి టివి.సురేందర్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డి.శ్రీనివాస్, సిహెచ్.సుజాత, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

అమలాపురం గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం. 61/2022

బిట్వీన్:
మండిగ విజయలక్ష్మి -వాది
అండ్
చీకురుమిల్లి రాజ్యం మరియు వగైరా -ప్రతివాదులు

టు:
D-1: చీకురుమిల్లి రాజ్యం, భర్త: భూషణం, C/o. చీకురుమిల్లి వారి పేట, కాట్రేనికోన మండలం, పల్లంకుర్రు, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పైన చెప్పిన దావాలో 1వ ప్రతివాదికి శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినను తీసుకొనక త్రిప్పివేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం తెలియ చేయునది ఏమనగా, **ది. 15-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి తగు ఆక్షేపనలు తెలియచేయవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

చిల్లా నరసింహ గిరి
భూసారపు బ్రహ్మ యేసుబాబు
వాది తరుపు న్యాయవాదులు
అమలాపురం, సెల్: 9966956692

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు

మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-రాజోలు

విజయవాడలో డిసెంబరు 10న జరగనున్న రాష్ట్ర స్థాయి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహా సభను జయప్రదం చేయాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిలా ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం రాజోలు మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కలిసి సభను విజయవంతం చేయాలని కోరారు.

అనంతరం మహాసభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కె.సుమన్, జనరల్ సెక్రటరీ డి.బానూజి రావు ఆధ్వర్యంలో జగనున్న ఈ మహాసభను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పి.రవివర్మ, ఎన్.మధు బాబు, రాము, సత్తిబాబు, ఉండ్రు సత్యనారాయణ, డాక్టర్ బాబు, సిహెచ్.సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన సాగిస్తున్నారని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని కపిలేశ్వరపురం గ్రామంలో బుధవారం వైసిపి గ్రామ అధ్యక్షులు కట్టా మురళీకష్ణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోట పార్టీ నాయకులతో గ్రామంలో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు .ప్రతి ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి పాలనలో వివిధ సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన వివరాలను లబ్ధిదారులకు వివరించారు. గ్రామంలో సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకు వస్తే సమస్య పరిష్కారానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు పి.వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, ఉప సర్పంచ్ బి.రాంబాబు, పుట్ట కష్ణమూర్తి, పీతల బంగారం, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్‌సి తోట

NOTICE
IN THE COURT OF THE HON'BLE 2ND ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR
E.P.No.272/2018 in O.S.No.443/2013

Between:
Damarla Vasantha Rao ...D.H.R.
AND
Komarapuri Gangachalam & Others ...J.D.R.'s

To,
J.D.R. No-1: Komarapuri Ganga Chalam, S/o. Appala Swamy, Special Grade Deputy Collector (Retired), Presently Working as Competent Authority Reliance Gas Transportation Ltd, Reliance Industries Ltd. Gadmoga R/o. Door No.8-13-8/2/1, Pratap Nagar, Kakinada, East Godavari Dt.

పై నెంబరు E.P.లో **1వ జె.డి.ఆర్.** అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా SALE నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది.11-12-2023 ఉ.గం. 10.30 ని.లకు** పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేట్ ద్వారా గాని, హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది: 11-12-2023

జి.వి.రమణ, డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్: 9848231931

ప్రకటన

నా క్లయింట్ దొమ్మేటి నాగేశ్వరరావు, S/o. లంకయ్య అనే తాతయ్య ముమ్మిడివరం గ్రామము, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ కట్టా పళ్ళాళ్ళమ్మ గారి నుంచి ఈ దిగువ షెడ్యూలు ఆస్తి ది. 01-02-2022వ తేదీన దస్తావేజు నెంబర్ 474/2022 రీత్యా కొనుగోలు చేసినారు. సదరు ఆస్తిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు గాని, క్లెయిములు గాని, హక్కులు గాని ఉన్న యెడల ఈక్రింది ఉదహరించిన లాయరు గారికి డాక్యుమెంట్లు ప్రూఫ్‌తో సహా ఈ ప్రకటన వెలువడిన 7 దినములలో అభ్యంతరములు లిఖితపూర్వకముగా అందజేయవలెను. లేని యెడల ఈ షెడ్యూలు ఆస్తిపై ఏవిధమయిన క్లెయిములు, అభ్యంతరములు లేవని తదుపరి చర్యలు తీసుకొనబడును.

షెడ్యూలు ఆస్తి వివరం: డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, (పూర్వపు తూర్పుగోదావరి జిల్లా), ముమ్మిడివరం రిజిష్టరీ, ముమ్మిడివరం మండలం, ముమ్మిడివరం గ్రామం నగర పంచాయతీ సర్వే నెంబర్ 1092-7లో విస్తీర్ణం 133.1 చదరపు గజములలో సమీప డోర్ నెంబర్ 12-48/ఎ లో స్థలం హద్దులు.
తూర్పు: కట్టా గన్నయ్య గారి వాటా స్థలము.
దక్షిణం: కాకి లక్ష్మయ్య గారి స్థలము.
పడమర: సిమెంటు రోడ్డు.
ఉత్తరం: ఉమ్మడి దారి మార్గము, మార్గము అవతల కట్టా గౌరమ్మ గారి స్థలము.

టి.శాంతి కమల
అడ్వకేట్, అమలాపురం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 7013665313

ఖోఖో క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి - అంబాజీపేట

గుంటూరు జిల్లా నరసారావు పేటలో ఈనెల 28న జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బుధవారం పలువురు అభినందించారు. ఖోఖో పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించింది. ఆ జట్టులో తొండవరం హైస్కూల్ విద్యార్థిని చింతా అహల్య ఎంఎల్‌సి కల్పలత చేతుల మీదుగా పతకం అందుకున్నారు. సబ్ జూనియర్ బాలుర విభాగం తూర్పుగోదావరి జిల్లా జట్టుకు తొండవరం విద్యార్థి ముత్తాబత్తుల చందు, బాలికలజట్టుకు సవరపు లావణ్యశ్రీలు స్థానం పొందారు. ఈ ముగ్గురు క్రీడా కారులను ఎంఇఒ కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 మోకా ప్రకాష్, హెచ్ఎం పివి.కేశవాచార్యులు, పిడి పి.సూర్యనారాయణ,ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి కోకో పోటీలలో పాల్గొన్న తొండవరం విద్యార్థినులు

సామర్లకోట పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం. 562/2023-ఇ1 తేది.29-11-2023

షార్టు టెండరు నోటీసు

సామర్లకోట పురపాలక సంఘం పట్టణము నందు రూ. 1,00,000/-లు పైబడి జరుగు అభివృద్ధి పనులకు థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీ వారు పనుల నాణ్యతను పర్యవేక్షణ చేసి సర్టిఫికెట్ ఇచ్చుటకు షార్టు టెండర్లు కోరబడుచున్నవి.

1. టెండరు షెడ్యూలు కొరకు రుసుము చెల్లించుటకు ఆఖరు తేది : 04-12-2023
2. టెండరు ఇ.ఎమ్.డి. చెల్లించుటకు ఆఖరు తేది : 05-12-2023
3. టెండరు షెడ్యూలు జారీ చేయు తేది : 06-12-2023 (మధ్యాహ్నం గం॥ 12.00లకు)
4. టెండరు తెరువబడు తేది : 06-12-2023 (సాయంత్రం గం॥ 4.30లకు)

తదుపరి వివరముల కొరకు పురపాలక సంఘ కార్యాలయము నందు సమాచారం పొందవచ్చును.

సం/- **కమిషనరు,** సామర్లకోట పురపాలక సంఘం